అట్టహాసంగా సైన్స్ డ్రామా పోటీలు

నాటకాన్ని ప్రదర్శిస్తున్న పారమిత పాఠశాల చిన్నారులు

- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు
- సృజనకు ప్రతిరూపాలు నాటకాలు
- జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 3: జిల్లా కేంద్రంలోని ఫిలింభవన్‌లో మంగళవారం నిర్వహించిన సైన్స్ డ్రామా పోటీలు అట్టహాసంగా కొనసాగాయి. ఈ పోటీలను జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సృజనకు ప్రతి రూపాలు ఈ నాటకాలు అన్నారు. చక్కటి అభినయంతో మంచి నాటకాలను ప్రదర్శించడం సంతోషంగా ఉందన్నారు. చిరుధాన్యాలను భోజనంలో భాగం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని, దీనిని నాటక రూపంలో చూపించడం అభినందనీయమన్నారు. జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా నలుమూలల నుంచి 19 నాటకాలు ప్రదర్శనకు వచ్చినట్లు తెలిపారు. ఇందులో మంచి నాటకీయతతో కూడిన నాటకాలు, జిల్లాపరిషత్, కేజీబీవీ, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చాయన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ చూపిన నాటకాన్ని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామని చెప్పారు. అక్టోబర్ చివరి వారంలో బాలల జాతీయ కాంగ్రెస్ జిల్లా స్థాయి ప్రదర్శన ఉంటుందని తెలిపారు. అనంతరం ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయులు అనంతాచార్య, మనోహర్ రెడ్డి, శ్రీనివాస్, కొండ్ల రాంచంద్రం తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, డీసీఈబీ కార్యదర్శి స్వదేశ్ కుమార్, జ్యూరీ సభ్యులు గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, కేఎస్ అనంతాచార్య, వీ ఆంజనేయులు, ఉజ్వల పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

సైన్స్ నాటక ప్రదర్శనల్లో భాగంగా చిరుధాన్యాల ఉపయోగం, చిరుధాన్యనాల సాగు, ప్రస్తుత రోజుల్లో టెక్నాలజీ వినియోగం తదితర అంశాలపై విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అయితే, ఈ పోటీల్లో గతంలో జిల్లా నుంచి ఎంపికైన ప్రదర్శన రాష్ట్ర స్థాయిలో బహుమతి అందుకొని, నేషనల్ సైన్స్ కాంగ్రెస్‌కు కూడా ఎంపికైంది. ఈ సంవత్సరం ప్రదర్శనల సంఖ్య పెరిగినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

చిరుధాన్యాలపై నాటకం ప్రదర్శించాం

సైన్స్ నాటక ప్రదర్శనలో భాగంగా మా పాఠశాల నుంచి హాజరైన విద్యార్థులమంతా చిరుధాన్యాల సాగు, ప్రయోజనాలపై ప్రదర్శన ఇచ్చాం. ఇలా ప్రదర్శన ఇవ్వడం సంతోషంగా ఉంది. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైంది.

- ఇల్లందుల గంగోత్రి, పదో తరగతి, కేజీబీవీ (మానకొండూర్)

చాలా కొత్త విషయాలు తెలిశాయి

చిరుధాన్యాల ఉపయోగంపై నాటకం ప్రదర్శించాం. మాతో పాటు చాలా పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఆకట్టుకునేలా ప్రదర్శన ఇచ్చారు. దీంతో చాలా కొత్త విషయాలు తెలిశాయి. ఇది గొప్ప అవకాశంగా భావిస్తున్నాం.

- సీహెచ్ నక్షత్ర, తొమ్మిదో తరగతి, కేజీబీవీ (తిమ్మాపూర్)

టెక్నాలజీపై ప్రదర్శన ఇచ్చాం

మా పాఠశాల తరపున 'టెక్నాలజీ ఇన్ డైలీ లైఫ్' అంశంపై సైన్స్ నాటక ప్రదర్శన ఇచ్చాం. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ టెక్నాలజీని ఎలా వినియోగిస్తున్నారు, బ్రహ్మ, నారద మహర్షి కాలంలో టెక్నాలజీ ఉంటే ఎలా ఉండేది అనే అంశాలపై ప్రదర్శన ఇచ్చాం. మా ప్రదర్శనకు మంచి గుర్తింపు వచ్చింది.

- సాయి సంతోష్, తొమ్మిదో తరగతి, అల్ఫోర్స్ పాఠశాల (కరీంనగర్)

విద్యార్థుల నుంచి మంచి ఆదరణ వచ్చింది

సైన్స్ డ్రామా పోటీలకు విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో 19 పాఠశాలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు హాజరై ప్రదర్శనలు ఇచ్చారు. వీరు ప్రదర్శించే అంశాలను ఎంట్రీల సమయంలో తెలపడం ద్వారా, విద్యార్థులు మంచి ప్రదర్శనలు ఇచ్చారు. ఈ ప్రదర్శనల నుంచి ఒక ప్రదర్శన రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతాం.

- జయపాల్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి (కరీంనగర్)

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- సర్పంచులకు క్రీడా సామగ్రి అందజేత

క్రీడా సామగ్రి అందజేసిన అనంతరం బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర, అక్టోబర్ 3: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని కురిక్యాల శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఆయా గ్రామాల్లోని తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు క్రీడా సామగ్రిని పంణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువతను క్రీడల వైపు మళ్లించి, శారీరక, ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం ప్రభుత్వం గ్రామాల్లో గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నారు. యువత కోసం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ సర్కారుకే దక్కుతుందన్నారు. యువత క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి కిట్‌లో రూ. 10 లక్షల విలువైన క్రీడా పరికరాలు ఉన్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో 150 కిట్లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీలత, స్పోర్ట్స్ అధికారి రాజవీరు, చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, ఎంపీపీలు పర్లపెల్లి వేణు, చిలుక రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు లోకిని ఎల్లయ్య, లెంకల సత్యనారాయణరెడ్డి, గడ్డం చుక్కారెడ్డి, నరేందర్ రెడ్డి, ఎంపీడీవో మల్లోత్రా, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ పుల్కం గంగన్న, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాతృభాషను పరిరక్షించుకుందాం

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 3: మాతృభాషను పరిరక్షించుకుందామనిమహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు పిలుపునిచ్చారు. తెలంగాణ కళావేదిక ఆధ్వర్యంలో ఇచ్చే రాష్ట్రస్థాయి సినారె వాగ్భూషణ పురస్కారాన్ని మంగళవారం కవయిత్రి, అయినంపూడి శ్రీలక్ష్మికి జుబ్లీహిల్‌లోని ఆయన నివాసంలో అందజేశారు. పురస్కారం కింద నగదుతో పాటు శాలువా, ప్రశంసా పత్రం అందజేశారు. తెలంగాణ కళావేదిక అధ్యక్షుడు అనుముల దయాకర్, ప్రముఖ కవి, కాలమిస్ట్ మధుసూదన్ రెడ్డి, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, ప్రముఖ కవి దాస్యం సేనాధిపతి తదితరులున్నారు.



అయినంపూడి శ్రీలక్ష్మి పురస్కారం అందజేస్తున్న విద్యాసాగర్‌రావు

గొప్ప మేధావి అంబేద్కర్

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్
- రాజ్యాంగ నిర్మాత విగ్రహావిష్కరణ

కార్పొరేషన్, అక్టోబర్ 3: భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. స్థానిక కిసాన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోగలిగామన్నారు. ఆయన ఆశయాల మేరకు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర రాజధానిలో 129 అడుగుల ఎత్తైనా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు నూతన సచివాలయానికి ఆయన పేరు పెట్టి సుముచిత గౌరవం కల్పించినట్లు తెలిపారు. దళితుల ఆర్థికాభివృద్ధికి దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, ఎడ్ల సరిత, నక్క కృష్ణ, గుగ్గిళ్ల జయశ్రీ, రాజేందర్‌రావు, నాంపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పెండ్యాల మహేశ్, కామారపు శ్యామ్, మేడి మహేశ్, గొర్రె రాజయ్య, విగ్రహ కమిటీ సభ్యులు వడ్లూరి లక్ష్మణ్, మేక లక్ష్మణ్, వినయ్, కనకయ్య, అశోక్, హన్మాంతు, దళిత సంఘాల నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఈద్గాకు స్థలం కేటాయింపుపై సంబురాలు

సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

కార్పొరేషన్, అక్టోబర్ 3: కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లిలో ఈద్గాకు స్థలం కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం సాయంత్రం స్థానిక తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకులు, నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యుడు అంజాద్ అలీ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ, స్థలం కేటాయించిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, గంగుల కమలాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొత్తపల్లిలో ఈద్గా కోసం ఎనిమిదెకరాల స్థలం కేటాయించిన మంత్రి గంగుల కమలాకర్‌కు తాము అండగా ఉంటామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు షేక్ యూసుఫ్, ఫహద్, నవాజ్ హుస్సేన్, మీర్ సొకత్ అలీ, మన్సూర్, సయ్యద్ మజీద్, మజీద్, బాబ్‌జానీ, జావీద్, నయీమ్, జమీల్, జాకీర్ ములీ సాబ్, అస్మత్ అలీబేగ్, కరీం, ఆసిఫ్, మున్నోషాఖాన్, సోహెల్, సుఫియాన్, హాజీ, సలీం, అఫ్రేజ్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గంగులను కలిసిన కురుమ సంఘం నాయకులు

మంత్రిని సత్కరిస్తున్న కురుమ సంఘం నాయకులు

కొత్తపల్లి, అక్టోబర్ 3: కొత్తపల్లి కురుమ సంఘం అభివృద్ధి, బీరప్ప ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ వాసాల రమేశ్ ఆధ్వర్యంలో కురుమ సంఘం నాయకులు మంగళవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రి వెంటనే స్పందించి రూ. 20 లక్షలు మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసిన మంత్రికి కురుమ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు స్వర్గం వజ్ర-నర్సయ్య, వేముల కవిత-చంద్రశేఖర్, చింతల సత్యనారాయణరెడ్డి, కురుమ సంఘం సభ్యులు పెద్ది బీరయ్య, చిగుర్ల శ్రీనివాస్, ధర్మయ్య, చిటుకూరి బీరయ్య, చిటుకూరి శ్రీనివాస్, పుల్ల రాజు, ఒగ్గరి బీరయ్య, చిటుకూరి కొమురయ్య, గుంటి రాయమల్లు, బైరి రాజు, కెంచె లక్ష్మీపతి, కెంచె చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.